శ్రీ సరస్వతీ చిత్ర వారి...
పంచకల్యాణి
దొంగలరాణి
నిర్మాతలు:
గిడుతూరి సూర్యం
నల్ల వెంకట రావు
కథ- స్క్రీన్ ప్లే- దర్శకత్వం
గిడుతూరి సూర్యం
పూర్ణా
రిలీజ్

తారాగణం

విజయసింహ	—	కాంతారావు
ధూమకేతు	—	త్యాగరాజు
పరాక్రమకేతు	—	మోతుకూరి సత్యం
సూర్యవర్మమహారాజు	—	జగ్గా సత్యం
ప్రచండకేతు	—	అర్జా జనార్ధనరావు
ప్రగల్భకేతు	—	అశోక్ కుమార్
రాజగురువు	—	వసంతకుమార్
పూజారి, రాజవైద్యుడు	—	డా॥ రంగారావు
రామప్ప	—	డా॥ రంగా
జగ్గన్న	—	బలిరెడ్డి సుబ్బారావు
పాపన్న	—	జైకృష్ణ
చెన్నప్ప	—	ఏడిద నాగేశ్వరరావు
సుగంధి	—	బొబ్బిలి కనకారావు
కనకదుర్గ	—	విజయలలిత
మాధవి	—	సురేఖ
హేమాంగి	—	సుంకర లక్ష్మి
మహారాణి	—	నిర్మల
చంద్రావతి	—	ఉదయలక్ష్మి
సింగి	—	నవీనలక్ష్మి
రంగి	—	మధుమతి
గంగి	—	దుర్గ
నర్తకి	—	జ్యోతిలక్ష్మి

శ్రీ సరస్వతి చిత్రవారి

"పంచకల్యాణి — దొంగలరాణి"

—: కథా సంగ్రహము :—

కుండలు వేరైనా మన్ను ఒక్కటే !
సొమ్ములు వేరైనా సువర్ణమొక్కటే !!
పేర్లు వేరైనా దేవుడు ఒకడే !!!
మనుష్యులు వేరైనా జాతి ఒకటే !!!!

జాతిని మనం ఏర్పరచుకున్న నరకం. మనిషిని మించిన జాతి లేదు. అందరికీ సమానజాతి. అదే మానవజాతి !

మానవులంతా సమానం అని వాదించే మహనీయుడు మహారాజు సూర్యవర్మ. అందుకే సామాన్యరైతు కూతురుని వివాహమాడాడు. అయితే ఆమెను మహారాణిగా ప్రజలు, రాజగురువు దయానందుడు అంగీకరించలేదు. అది మహారాజుకు బాధకలిగించింది. కానీ తమకు జన్మించిన యువరాణినైనా మహారాణిని చేయాలని నిశ్చయించుకున్నాడు సూర్యవర్మ. యువరాణి జన్మదినోత్సవం రాజ్యమంతా వైభవోపేతంగా జరుపుకున్నారు. ఆ సందర్భంలోనే తనమనోవాంఛను రాజగురువుకు ఎరుకపరిచాడు. దయానందుడు విముఖత చూపాడు. ఇందువల్ల అక్కడేవున్న దుష్టచతుష్టయం—సర్వసైన్యాధిపతి ధూమకేతు, అతని అనుయాయులు ప్రచండకేతు, ప్రగల్భకేతు, ప్రబుద్ధకేతులకు అవకాశం చిక్కినట్లయింది. మహారాజుపై కుట్రపన్నారు. అర్ధరాత్రి కోటనుముట్టడించారు. ఈ వార్త విన్న సూర్యవర్మ మహారాజ్ఞి, యువరాణిలను రహస్యద్వారంగుండా దాటించాడు. వెన్నుచూపటం క్షాత్రధర్మంకాదని శత్రువులను ఎదిరించినిలిచాడు. దుర్మార్గులు ఒంటరిగా చిక్కిన సూర్యవర్మను చంపబోయారుకానీ, ఆయన ఎక్కడో కొంత నిధి దాచివున్నాడని వినికిడివల్ల కారాగారంలో బంధించారు. చీకటిలో నదిగట్టున మహారాణిపరిచారిక బిడ్డతోసహా సైనికులబారినుండి తప్పించు

కొని పారిపోతుండగా ఒక సైనికుడు బాణంసంధించాడు. అంబు పరిచారిక వెన్నున దిగింది. చేతిలోవున్న తొట్టి నీట్లో పడిపోయి ప్రవాహంలో కొటుకుపోతూంది. తొట్టెలోవున్న బిడ్డను కాపాడటానికి మహారాణి నదిలో దూకింది వెర్రిదానిలా. అటుబిడ్డా యిటుమహారాణి ఆప్రవాహంలో విడిపోయారు. తెల్లవారింది. ఊళ్ళోదోచుకుని వస్తూన్న దొంగ చన్నప్ప నదిగట్టునే వస్తున్నాడు. యువరాణిని కాపాడి తన ప్రియురాలు సింగి గుడిసెకు తీసుకవెళ్ళాడు. ఆ బిడ్డమహాత్యంలా ఆనాటినుంచి దొంగతనం మానివేశాడు చన్నప్ప. ప్రవాహంలో కొట్టుకుపోతూన్న మహారాణిని చిదానందుడనే పూజారి రక్షించాడు.

ధూమకేతు రాజయ్యేందుకు పట్టాభిషేకానికి కావలసినసన్నాహాలు రాజుగురువైన దయానందుడిని చేయమన్నారు. ఆయన అంగీకరించ లేదు. అందుకు ప్రతిఫలంగా దయానందుడి శిఖపట్టిలాగి, అవమాన పరిచారు. సూర్యవర్మ మహారాజును తిరిగి ఆసింహాసనంపై కూర్చొ బెట్టికాని తనశిఖ ముడివేయనని శపధంచేసి వారిబారినుండి తప్పించుకు పారిపోయాడు.

కానీ, ఆరాత్రి ధూమకేతుఅంతం చూచేందుకు రహస్యంగా వచ్చిన దయానందుడికి అప్పుడేతెలిసింది – అతనికి రహస్యంగా వివాహమాడిన భార్యా, బిడ్డా వున్నారని. ఆదరించమని దీనంగాయాచిస్తే, కల్లబొల్లి మాటలుచెప్పి, కత్తితో వెన్నులో పొడిచి, భటులతో పారే యించాడు ధూమకేతు. అక్కడే నిద్రిస్తూన్న అతనిబిడ్డ విజయుడిని ఎత్తుకుపారిపోయాడు దయానందుడు – కొడుకుచేతనే తండ్రిని హత మార్చేట్లు పెంచాలని. అక్కడ దుర్గ, దయానందుడిదగ్గర విజయుడు పెరిగి పెద్దవాళ్ళయ్యారు. కొలనుదగ్గర ఆకస్మికంగా కలుసుకొని ప్రేమించుకున్నారు.

దురదృష్టవశాత్తు దొంగలనాయకుడు చెన్నప్పను గురుపట్టి భార్యాభర్త లిద్దరినీ చంపాడు. ప్రాణాలు వదులుతూ ఆమె ఎవరో

దుర్గకు జన్మరహస్యం తెలియజెప్పాడు చెన్నప్ప. దిక్కులేనిదైంది దుర్గ. తిరిగి తనతలిదండ్రులను - రాజ్యాన్ని ఎలాసంపాదించుకోవాలో ఆలోచిస్తుండగా - విజయుడు చితకబాదిన దొంగలనాయకుడు ప్రాణాపాయస్థితిలోవుండగా రక్షించింది. అందు కామెను తనబిడ్డగా స్వీకరించి దొంగలరాణిని చేశా డతను.

సూర్యవర్మ మహారాజును బంధవిముక్తుని చేయడానికి, ధూమకేతుకు గుణపాఠం నేర్పడానికి కోటలో పాగావేశాడు విజయుడు. ఉద్యోగం సంపాయించాడు. దొంగలరాణిని బంధించే బాధ్యత విజయుడిపై ఉంచాడు ధూమకేతు. కారణం-వున్నవారిని దోచి బీదలకు పంచిపెడుతుంది ఆమె.

దొంగలరాణే తన ప్రియురాలని విజయుడికి తెలియదు. ఆమెను బంధించేందుకు ప్రయత్నిస్తున్నాడు. దొంగలరాణిదొరికితే ఆమెకి వురితప్పదు!

విజయుడు దొంగలరాణిని బంధిస్తాడా?

ఆమె దుర్గఅని తెలిస్తే ఏం చేస్తాడు?

సూర్యవర్మ మహారాజు ప్రాణాలతో వున్నాడా?

అతనిని బంధించిన రహస్యస్థలం కనిపెట్టగలరా?

ఇవన్నీగాక విజయుడు అడవిమనిషితోచేసిన ముష్టియుద్ధాలు, పంచకల్యాణిగుఱ్ఱం, కుక్కభైరవుల అత్యద్భుతసాహసోపేత కార్యాలు- వెండితెరపై చూసి ఆనందించండి!!

పాటలు

పాట 1

రచన : సి.క. రాజు

పాడినవారు : ఎల్.ఆర్. ఈశ్వరి

మనసూ వయసూ నీదే
నా – వగలూ జిగులూ నీకే
అందాల బాలను – మందార మాలను
పసందుగ – కను విందుగ – నన్నందుకో రాజా....
నా – వయసులో వంపున్నది
నా – కనులలో కైపున్నది
మందులోని మైకంలోన – మైమరచి వున్నది
వన్నెల చిన్నది – నిన్నే రమ్మన్నది
తోడుగా కూడిపాడరా–చేరి ఆడరా నీవు ఓరాజా . . ॥మన॥
నీ – కనులలో నేనున్నాను
నా – మనసులో నీవున్నావు
చందమామ అందాలన్నీ
నీలో నాలో వున్నవి
బంధాలు వేయరా – బందీని చేయరా
చూసుకో సందు – వేసుకో మందు
చేసుకో విందు .... రేరాజా .... ॥మన॥

పాట 2

రచన : వేటూరి సుబ్రహ్మణ్యం

పాడినవారు : పి. సుశీల

ఉదయించిన సూర్యునిలా
ప్రతి మనిషీ కదలాలి
నినదించిన దుందుభిలా

ప్రతిహృదయం పలకాలి
పదవే పదవే పద పద పదవే కళ్యాణి
పదవే పంచ కళ్యాణి
అవినీతిపరుల గుండెలలో
సింహస్వప్నమై మెదలాలి ॥పదవే॥
శీలవతుల చెరబట్టి
పలు హింసల బాధలపెట్టి
బలాత్కరించే కిరాతకుల
ఈ దురాగతాలే అణచాలి
దెబ్బకు దెయ్యం వొదలాలి ॥పదవే॥
పగలు రేయి చెమటోడ్చే
రైతుల పంట సిరులనే దోచే
రాక్షసాధముల రాజసేవకుల
కండకావరం దించాలి
దెబ్బకు దెయ్యం వొదలాలి ॥పదవే॥
పడతుల పుస్తెల తెంచీ
భగవంతుని సొమ్ములు దోచే
పాపాత్ముల ఈ పరమనీచుల
మదగర్వాన్నే దించాలి
దెబ్బకు దెయ్యం వొదలాలి ॥పదవే॥

పా॥ 3

రచన : కొసరాజు
పాడినవారు : పి. సుశీల

తీపి తీపి కల్లోయ్ రాజా - ఓపినంత ఏస్కో రాజా
కల్లులోనె నా మోజంతా - కలిపి తెచ్చినానోయ్ మా రాజా ....

మత్తులోన ఊరబెట్టి - నా - మనసుతోటి గిలకొట్టి
సిగ్గులన్ని ఒలకబోసి - నీ - చిలిపి చేతుల్లో పెట్టానోయ్
ఒక్క చుక్క రుచి చూస్తేను
నువ్వు వూరుకున్నావంటే ఒట్టేనూ.... ॥తీపి॥
చక్కని చుక్కను చూసుకో - నీ పక్కనే ఉంది కాచుకో
మజా యేమిటో తెలుసుకో - అహ ఆనందములో మునిగిపో
ఈ రసము గొంతులోకి పోతేను
నీ-రసము కాస్త ఎగిరిపొయ్యేను.... ॥తీపి॥

పాట 4 రచన : అనిశెట్టి

పాడినవారు : పి. సుశీల, బాలసుబ్రహ్మణ్యం

దుర్గ : అమ్మమ్మమ్మమ్మ - ఇక - తగవోయ్
అబ్బబ్బబ్బబ్బ - నే - తాళనోయ్
చేరరావద్దు - చెయ్యి వెయ్యొద్దు
తెలుసుకో హద్దులే

విజయసింహ: అయ్యెయ్యెయ్యెయ్యో ఇంత కోపమా
అబ్బబ్బబ్బబ్బ ఇంత తాపమా
కోపమూ వద్దు - తాపమూ వద్దు
అందుకో ముద్దులే

దుర్గ : చూపుల తూపులు వేశాను - శూరుని బందీ చేశాను
నవ్వుల రవ్వలతోనే - నీ గుండెలో మంట రేపాను
మగువలచెంత - మగవారెంత
మాదే గెలుపోయి

విజయసింహ: చక్కని చుక్కా చేతులలో
చిక్కటకన్నా సుఖమేది - కన్నెపిల్ల బిగికౌగిలియే

యువకులు కోరే చెరసాల – పురుషుల చెంత
పడుతులు ఎంత – మాదే పై చేయి

దుర్గ : గుండెలు ఝల్లున పొంగేను – కోరికలే పెల్లుబికేను
విజయసింహా: జలక్రీడల సల్లాపాలే – చల్లార్చు మన తాపాలు
దుర్గ : శూరుని డెందం
విజయసింహా: సుందరి అందం
దుర్గ : జతయైతేనే ఆనందం
దుర్గ, విజయ: ఈడూ జోడూ – కలిసిన నాడూ – జీవితమే హాయీ

పాట 5 రచన : "కరుణశ్రీ" జంధ్యాల పాపయ్యశాస్త్రి
పాడినవారు: బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది, వసంత అండ్ బృందం.

కథ కథ కథ కథ కథా
కదలాడెను ఎదలో వ్యథా
వ్యథలేని జీవితం వృథా
కథలోపల కంసుని
వధ ! వధ ! వధా !
మధురా నగరికి ఉగ్రసేనుడే
మహారాజు ఒకనాడు
అహా! మహారాజు ఒకనాడు
కారాగారం కటకటాలలో
కాలం గడుపును నేడు
దయమాలిన కంసుడు నృశంసుడై
తండ్రిని చెఱలో త్రోశాడు
కత్తి దీసి గర్జించి బంధువుల
కుత్తుకలను తెగగోశాడు

చెల్లెలైన దేవకిని భర్తతో
చెఱసాలను బంధించాడు
పొత్తుల పాపల ఖండించాడు
నెత్తురు మడుగులు నిండించాడు
నిరంకుశత్వం - దురాక్రమణతో
ధరాతలం కృంగినది
ఆ....ఆ....ఆ....ఆ....
స్వార్థం పరమార్థాన్ని మిగ్రింగినది
సత్యం తలవంగినది - సత్యం తలవంగినది
దేవదేవుడే వాసుదేవుడై
దేవకి కడుపున పుట్టాడు
శిష్టరక్షణం దుష్టశిక్షణం
చేయగ శపథం పట్టాడు
అన్నతోడ అరుదెంచి మల్లురను
తన్ని క్రింద పడగొట్టాడు
గద్దెమీది కంసుడు గుండె బెదరి
దద్దరిల్లి గీ పెట్టాడు

కంసుడు : ఆఁ ....

కృష్ణుడు : ఆఁ .... అహ్హహ్హహా!

సీసపద్యం :

కంసుడు : గారాన పాలిచ్చు నారీమణిని పట్టి
ప్రాణాలు తీయుట పౌరుషంబె

కృష్ణుడు : పాలిత్తుననివచ్చి 'హాలాహాలంబిచ్చె'
'నారి'యా అది 'పెద్దమారి' గాని

కంసుడు : గోపాలుడవు కుర్రకుంకవు ఇటువంటి
భూపాల సభచేతులూపదగునే

బలరాముడు: పాపాల పడిన భూపాలకోపాల తా
పాల చల్లార్చు గోపాలు డితడు

కంసుడు : "పులి" ముందు నిలుచుండి పలికె యీనాడు "మే
మే" యంచు ఒక నల్ల మేకపిల్ల

కృష్ణుడు : కన్నతండ్రిని చెఱగొన్నట్టి 'పులి' భళీ!
శ్రీరంగనీతులు చెప్పె నేడు

కంసుడు : "దొంగవై" ఇల్లిల్లుదూరి వెన్నలు దెచ్చి
పిల్ల జట్టుకు పంచిపెట్టుటేమి?

కృష్ణుడు : బ్రతుకు పాల్కడలిలోపలి సారమీ ప్రేమ
'నవనీత'మని చాటినాను మామ!

తేటగీతి :

కంసుడు : మామ ఎవ్వడురా నీకు మందబుద్ధి

కృష్ణుడు : అమ్మతోబుట్టువును "మామ" అందురయ్య

కంసుడు : అమ్మ ఎవ్వతెరా యశోదమ్మకొడుక?

బలరాముడు: దేవరకు చెల్లి దేవకీదేవి తల్లి
చిన్నికృష్ణుని కడుపార కన్నతల్లి

... ...

బెబ్బులివలె కంసుడు గదగొని
పెనుబొబ్బ పెట్టినాడు
సింహకిశోరమువలె హరి
కంసుని సంహరించినాడు
చెఱలోపలి దేవకి వసుదేవుల
శృంఖలాలు విడగొట్టాడు
మధురానగరికి ఉగ్రసేనునే
మళ్లీ పట్టము గట్టాడు
ఆ....ఆ....ఆ....ఆ....ఆ....ఆ....

సాంకేతిక నిపుణులు

మాటలు	రెంటాల గోపాలక్రిష్ణ
పాటలు	"కరుణశ్రీ" జంధ్యాల పాపయ్యశాస్త్రి, కొసరాజు, అనిశెట్టి, యేల్చూరి సుబ్రహ్మణ్యం, సి. క. రాజు
సంగీతం	ఎ. ఎ. రాజ్
ఛాయాగ్రహణం	సుఖదేవ్
కళ	చలం
కూర్పు	అంకిరెడ్డి
నృత్యము	కె. యస్. రెడ్డి, పసుమర్తి క్రిష్ణమూర్తి
స్టంట్సు	మాధవన్ అండ్ పార్టీ
దుస్తులు	రామారావు
మేకప్	వీరరాజు, నారాయణ
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	పృధ్వీరాజ్
ప్రొడక్షన్ మానేజర్	సీతారాం
నేపథ్యగాయకులు	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, మాధవపెద్ది సత్యం, పి. సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి, వసంత
సహకార దర్శకుడు	సంతానం
సహాయ దర్శకుడు	పేరి సూర్యనారాయణ
స్టుడియో	వీనస్
లేబొరేటరీ	విజయ - వాహిని

కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం :

గిడుతూరి సూర్యం

నిర్మాతలు :

గిడుతూరి సూర్యం - నల్ల వెంకటరావు